TIMES OF VARTHA (09-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/9/2025 6:27 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 09 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 41 పేజీలు 08 వెల :


## ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

### బీహార్ ఎస్ఐఆర్‌లో 12వ పత్రంగా పరిగణించాలి

### ఎన్నికల కమిషన్‌కు సుప్రీం ఆదేశాలు



న్యూఢిల్లీ : బీహార్ సమగ్ర ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)లో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని భారత సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్(ఈసీ)ను ఆదేశించింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. అలాగే ఆధార్ అనేది పౌరసత్వానికి మాత్రం ధ్రువీకరణ కాదని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల సమస్య దృష్ట్యా.. అవసరమైన వేళ ఎన్నికల కమిషన్ సదరు ఆధార్ సరైనదేనా అనేది తనిఖీ చేయవచ్చని వెల్లడించింది.రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ), ఏఐఎంఐఎం ఇతర పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోరు మాల్య బాగ్చీల ధర్మాసనం విచారణ జరిపింది. సదరు పార్టీలు తమ వాదనలు వినిపించాయి. దీనికి సంబంధించి న్యాయస్థానం ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా గుర్తించాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఓటరు జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి ఆధార్‌ను కూడా ఎన్నికల కమిషన్ ప్రకటించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో 12వ పత్రంగా పరిగణించాలని ధర్మాసనం చెప్పింది. ఇది 1950 నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగా తీసుకొన్న నిర్ణయమని వివరించింది. ఇప్పటికే ఈ జాబితాలో పాస్‌పోర్టు, బర్త్ సర్టిఫికెట్ వంటి 11 పత్రాలను ఐడీ ప్రూఫ్‌లుగా ఈసీ స్వీకరిస్తోన్న విషయం విదితమే. తమ ఆదేశాలు

మిగతా 4లో..



## తలసరి ఆదాయంలో మనమే నెంబర్.1

### కర్నాటక, హర్యానాలను అధిగమించి తెలంగాణ అగ్రస్థానం

### వ్యవసాయ, పారిశ్రామిక,సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధి

### డిప్యూటీ సిఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. సోమవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. కర్ణాటక, హర్యానాలను అధిగమించి ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుందని చెప్పారు. ఆస్తుల తాకట్టు పెట్టాలని, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలని రైతులను ఒత్తిడి చేయవద్దని, మానవీయ కోణంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం : 2025 -26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందని చెప్పారు. ప్రాధాన్య రంగంలో వార్షిక రుణ ప్రణాళిక రుణ లక్ష్యాల్లో మొదటి త్రైమాసికంలోనే 33.64శాతం సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్రం నిరంతరం అధిక సిడి రేషియోను కొనసాగించడం గర్వకారణమని, ఈ త్రైమాసికంలో ఇది 126.50 శాతంగా ఉందని వివరించారు.

## ప్రతిపక్షాలు అభివృద్ధిలో కలిసి రావాలి

### గోదావరి ఫేజ్- 2, 3, మూసీ ప్రాజెక్టులకు శంకుస్థాపన' : సీఎం రేవంత్

- సబర్మతి, గంగా, యమునలను అభివృద్ధి చేయొచ్చు గానీ.. మూసీ శుద్ధి జరగొద్దా?
- ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్‌కు తాగునీరు
- అది కూడా కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టే : సీఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఎవరు అడ్డం పడినా.. అడ్డంకులు సృష్టించినా.. కుట్రలు, కుతంత్రాలు చేసినా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గుజరాత్‌లో మోదీ ఆధ్వర్యంలో సబర్మతి నది, యూపీలో యోగి నేతృత్వంలో గంగా నది, ఢిల్లీలో రేఖా గుప్తా నాయకత్వంలో యమునా నది తీరప్రాంత అభివృద్ధి పనులు చేపట్టారని, 4 కోట్ల ప్రజలు ఉన్న తెలంగాణలో మూసీ తీర ప్రాంత అభివృద్ధి జరగొద్దా? అని ప్రశ్నించారు. రూ.7,360కోట్లతో గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2, 3, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులకు సోమవారం గండిపేట వద్ద రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ నిజాం పాలకుల దూర దృష్టి వల్లే హైదరాబాద్‌కు ముంపు ముప్పు, తాగు నీటి సమస్యలకు పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. 1920, 1922లో హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాల నిర్మాణం పూర్తయితే.. వందేళ్లుగా హైదరాబాద్ దాహార్తి తీరుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్‌కు మంజీరా, కృష్ణా, గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టులు చేపట్టారని గుర్తు చేశారు. గతంలో సచివాలయం ముందు ఖాళీ బిందెలు, కుండల ప్రదర్శనలు జరిగేవని, అలాంటి ఇబ్బందులన్నింటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే పరిష్కారం చూపిందన్నారు. ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచే హైదరాబాద్‌కు నీటి సరఫరా జరుగుతోందని, అది కూడా కాంగ్రెస్ హయాంలో నిర్మించిందేనని పేర్కొన్నారు. సీఎంగా వైఎస్సార్, మంత్రిగా శ్రీధర్‌బాబు ఉన్నప్పుడు ప్రాజెక్టును ప్రారంభించగా... 2016లో హైదరాబాద్‌కు నీళ్లు వచ్చాయన్నారు. నాడు మునిసిపల్ మంత్రిగా ఉన్న ఒకాయన శామీర్‌పేట వద్ద నెత్తి మీద గోదావరి జలాలు చల్లుకున్నాడని, నీళ్లు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు పోవని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. 'ఒకాయన తాటి చెట్టులా పెరిగాడే కానీ.. మోకాలులోనూ మెదడు లేదు. కాళేశ్వరం నీళ్లు మల్లన్నసాగర్ నుంచి తీసుకుంటున్నారంటూ అర్థరహితంగా మాట్లాడుతున్నడు' అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును మీ తాత లేదా

మిగతా 8లో..

## మూసీ లూటీ కోసమే

- విడతల వారీగా దోపిడీ చేసేందుకు కుట్ర
- మల్లన్నసాగర్-మూసీ అనుసంధాన ప్రాజెక్టు ఓ క్రిమినల్ చర్య
- కొండపోచమ్మ సాగర్ నుంచి నీళ్లు ఎందుకు తేవడం లేదు
- సీఎం రేవంత్‌రెడ్డి ముక్కునేలకు రాసి క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


నిధులను లూటీ చేయడం కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. గోదావరి జలాలను వాడుకుంటూ కాళేశ్వరం ప్రాజెక్టుపై చిల్లర ప్రచారం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు ముక్కునేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కల్పతరువు, కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టే అన్న నిజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్లన్నసాగర్-మూసీ అనుసంధాన ప్రాజెక్టు ఓ క్రిమినల్ చర్య అని అన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి కాకుండా మల్లన్నసాగర్ నుంచి నీళ్లను ఎందుకు తెస్తున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్‌కు తెచ్చేందుకు రూ.1,100 కోట్లతో బీఆర్ఎస్ హయాంలో రూపొందించిన అంచనాలు రూ.7,390 కోట్లకు ఏడు రెట్లు ఎందుకు పెరిగాయో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. రూ.16 వేల కోట్లతో పూర్తయ్యే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కూడా రూ.1.50 లక్షల కోట్లకు పెంచిందన్నారు. విడతల వారీగా దోపిడీ చేసేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీకే రూ.వేల కోట్ల కాంట్రాక్టులు ఇస్తున్నారని అన్నారు. బనకచర్ల కోసమే మేడిగడ్డను రిపేర్ చేయించడం లేదన్నారు. సొంత డబ్బులతో మూడు పిల్లర్లు రిపేర్ చేయిస్తామంటూ ఎల్ అండ్ టీ సంస్థ ముందుకొచ్చినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. రాష్ట్రంలోని రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్, బీజేపీలు విఫలం అయినందునే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడం లేదని వివరించారు. నోటా ఉంటే ఓటు హక్కు వినియోగించుకునే వాళ్లమని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సంబంధించి టీపీసీసీ అధ్యక్షుడే నేరాన్ని అంగీకరించారనీ, ఓ టీవీ చర్చలో కాంగ్రెస్‌లో చేరారంటూ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. స్పీకర్ వారిపై వేటు వేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

### రాహుల్ విమర్శించే సీబీఐతో కాళేశ్వరంపై విచారణ

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీ జేబు సంస్థలంటూ విమర్శిస్తారని కేటీఆర్ అన్నారు. ఆ సీబీఐతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయిస్తున్నదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మించిన మల్లన్న సాగర్, మూసీ నదుల అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని వివరించారు. కాళేశ్వరం కూలేశ్వరం అన్న వారే ఆ నీళ్లను హైదరాబాద్‌కు తీసుకొస్తామంటున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకుంటూనే దాన్ని బదనాం చేస్తున్న ముఖ్యమంత్రి వైఖరి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా ఉందన్నారు. గండిపేటకు తీసుకొస్తున్నది కాళేశ్వరం నీళ్లా? కాదా అన్న విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. ఇప్పటిదాకా 240 టీఎంసీల నీటి వినియోగం జరిగిందనీ, 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని చెప్పారు. రూ.94 వేల కోట్ల ఖర్చు చేసిన ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. రూ.94 వేల కోట్లలో మేడిగడ్డలో ఒక బ్లాక్ కుంగిందనీ, దానికి రూ.250 కోట్ల వరకు ఖర్చయ్యిందనీ, అదే నష్టం జరిగిందని వివరించారు. ఇదంతా రాజకీయ ఆరోపణ అని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు కోసమే మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయించకుండా నీళ్లను కిందికి

మిగతా 8లో..

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక



**న్యూఢిల్లీ :** భారత ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నే డు (మంగళవారం) జరుగుతుంది. ఇందుకు అ న్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈసారి పోటీ తీవ్రస్థాయి ముఖాముఖీగా ఉంది. అధికార బిజెపి సా రధ్యపు ఎన్‌డిఎ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా బి సుదర్శన్ రెడ్డి రంగంలో ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక అనివార్యం అయింది. అధికార ఎన్‌డిఎకు గెలిచేందుకు అవసరం అయిన మెజార్టీ ఉంది. అ యినప్పటికీ ఎటువంటి అవాంఛనీయ పరిస్థితి త లెత్తకుండా చూసుకుంటూ బిజెపి అగ్రనేతలు జా గ్రత్తలు వహించారు. పార్లమెంట్ ఉభయసభల స భ్యులు ఎంపిలతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వా రా ఈ ఎన్నిక జరుగుతుంది. ఎంపిలు తమ ఓట్ల ను పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ ఆరుగంటలకు ఆరంభమవుతుంది. ఫలితం సాయం త్రం దాటిన తరువాత ఎప్పుడైనా ప్రకటిస్తారు. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక ఎంపీల ఆత్మ ప్రభోధానుసారం జరుగుతుంది. పార్టీల వారిగా తమ ఎంపిలకు విప్‌లు జారీ చేసే అవకాశం ఉండదు. ఎన్నిక కేవలం సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలోనే జరుగుతుంది. ఈ ఎన్నిక ప్రక్రియకు రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పిసి మోడీ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు ఇద్దరు సీనియర్ అధికారులు సహాయకులుగా నియమితులు అయ్యారు. ఎన్‌డిఎ అభ్యర్థిగా ఉన్న సిపి రాధాకృష్ణన్ ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
09-09-2025
2

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అవస్థలు పట్టించుకోరా...?

**రెండు నెలలుగా జీతాలు రాక జీవితాలు భారమైన వేళ**

**అధికారులు స్పందించి మా బ్రతుకులకు భరోసానివ్వాలని వేడుకోలు**

**మైనార్టీ గురుకుల ఔట్సోర్సింగ్ సిబ్బంది**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

.మైనార్టీ గురుకులాల్లో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నటువంటి నాన్ టీచింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక కుటుంబ పరిస్థితి దీనావస్థలో ఉండగా వారందరూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. మొదటగా సంస్థలో పని చేస్తున్నటు వంటి ప్రిన్సిపల్స్ అందరికీ వినతి పత్రం అందజేశారు రెండవ రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు పట్టుకుని స్కూల్లో ముందు శాంతియుతంగా నిరసన తెలియ జేసుకుంటూ విధులకు హాజరయ్యారు. ఇందులో భాగంగానే సంబంధిత జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి కూడా వినతిపత్రం అందజేసి ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గురుకు లాల సెక్రటరీ గారికి వెంటనే విషయాన్ని తెలియజేయవలసిందిగా కోరడం జరిగింది. జిల్లా అధికారులు పై విషయాన్ని సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి తక్షణమే తగు చర్యలు తీసుకుంటానని సిబ్బందికి హామీ ఇవ్వడం జరిగింది. ఈనెల కనీసం 15వ తేదీ లోపు జీతాలు రాని ఎడల తదుపరి కార్యాచరణను రూపొందిస్తామని ఔట్సోర్సింగ్ సిబ్బంది తెలియజేశారు.

## నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు పేద ప్రజల నిత్యవసర వస్తువులపై ఆటోమొబైల్ రంగంలోని వస్తువులపై గణనీయమైన రీతిలో జీఎస్టీ తగ్గించారు. ఇది చరిత్రలో గొప్ప మైలురాయిగానిలుస్తుందని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు నసురుల్లా బాద్ మండల కేంద్రం లో పాలాభిషేకం చేయడం చేశారు. బీజేపీ మండలఅధ్యక్షులు చందూరిహన్మాండ్లుమాట్లాడుతూ ప్రతి సామాన్యుడికి నిత్యవసర వస్తువుల ధరలు భారంగా మారకుండా జీఎస్టిని తగ్గించి మధ్యతరగతి ప్రజానీకానికి చేరువయ్యేలాగా నిత్యవసర వస్తువులపై12 % ఉన్న జీఎస్టీ ని 5% శాతం గా, ఆటోమొబైల్ రంగంలో 28% గా ఉన్న జీఎస్టీ ని 18 %, వ్యవసాయ పరికరాలు 18%-5%తీసుకు రావడం జరిగింది. అదేవిధంగా విద్య సబంధిత 12%-0%, హెల్త్ కేర్, ఆహార సామాగ్రి %ఌ%టెక్స్ టైల్, 12%-5%, ప్రతిఒక్కభారతీయుడు హెల్త్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేస్తూ వీటిపై ఉన్న జీఎస్టీ ని పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందనీ,పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని , ఈనిత్యవసర వస్తువుల పై ఉన్న జీఎస్టీ తగ్గిస్తే రాష్ట్ర వాటా తగ్గుతుందని కేంద్రంపై ఏడవడం ఆపాలని ప్రజల మేలు కోసం చేసే కేంద్ర ప్రభుత్వనిర్ణయాన్నిరాష్ట్రప్రభుత్వం స్వాగతించాలని బిజెపి నాయకులు సూచించారు. ఈ భారతదేశం సర్వసత్తాక దేశం అని పుష్కలమైన సహజ వనరులు ఆర్థిక వనరులు మానవ మానవుల కలిగిన దేశమని ఈ దేశం ఎవరికి తలవంచదని ఈ దేశంలో తయారైనటువంటి వస్తువుల పైన కక్షపూరితంగా పన్నులను విధిస్తూ తమ దారిలోకి తెచ్చుకోవాలని కుటిల బుద్ధిని ప్రదర్శిస్తున్న కొన్ని దేశాలకు ఈ జీఎస్టీ తగ్గింపు అనేది ఒక చెంపపెట్టు లాంటిదని, ఈ దేశం స్వచ్ఛమైన స్నేహం కోసం ఎంత దూరమైనా వెళ్తుందని కుటిల బుద్ధితో బెదిరింపులకు కుట్రలకు పాల్పడితే దానికి తగ్గట్టు సమాధానం ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, ఓబీసీ జిల్లా కార్య వర్గ సభ్యులు, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శంకర్, గంగాధర్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ , మండల ఉపాధ్యక్షులు శేఖర్, సాయిలు, గంగాధర్, బండపల్లి శ్రీను,రవికాంత్, రాంగోపాల్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితమే లేబర్ ఇన్సూరెన్స్ పెంపు

**ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన దుబాస్ రాములు...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ ను ఉద్దేశించి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు పెంచాలని అనేక ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాము. సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి అనేక సందర్భాల్లో తీసుకుపోవడం వలన ప్రభుత్వం స్పందించి పరిహారం పెంచిందని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికుడు సహజ మరణంకు ప్రస్తుతం ఇస్తున్న ఒక్క లక్ష 30 వేల రూపాయల నుండి రెండు లక్షల రూపాయలకు పెంచారని మరియు ప్రమాదవశాత్తు మరణం కు ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షల 30 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచారని ఆయన తెలిపారు. ఇది భవన నిర్మాణ కార్మికులు సాధించుకున్న విజయమని ఆయన తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకోవడం కొరకు ఐక్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి, కార్మిక శాఖ మంత్రి కి, బిఓసి వెల్ఫేర్ బోర్డు కార్యదర్శి కి, సిపిఐ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి కార్మికుల తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో చెన్నం గారి సురేష్, దర్శన్ మేస్త్రి, సాయిబాబా, హనుమాన్లు, కిష్టయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## బండి రమేష్ పర్యవేక్షణలో

**కూకట్పల్లిలో వినాయక నిమజ్జనోత్సవాలు విజయవంతం..**


**కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గంలో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా,విజయ వంతంగా జరిగాయి. ఈ విజయవంతానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేసిన కృషి విశేషమని యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పండుగకు కొత్త శోభ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సమగ్ర ఏర్పాట్లు జరగగా, భద్రతా బందోబస్తును పటిష్టంగా అమలు చేసినట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయడం గమనార్హమని శివ చౌదరి అన్నారు. అటు బోనాల పండుగతో పాటు వినాయక నిమజ్జన ఏర్పాట్లను కూడా బండి రమేష్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఆయన వివరించారు. ప్రజలతో మమేకమై పండుగ వాతావరణం ఐక్యతతో, ఆనందభరితంగా కొనసాగేలాగా కృషి చేశారని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వినాయక మండపాల వద్ద ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పే దిశగా చర్యలు గణేశుని తొమ్మిది రోజులపాటు నిష్ఠతో పూజించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నామని శివ చౌదరి తెలిపారు. ఈ విధంగా ఆధ్యాత్మికతతో కూడిన పూజల ద్వారా ఉత్సవాల వైభవం మరింత పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ సరఫరా, పటిష్ట భద్రతా ఏర్పాట్లు, బండి రమేష్ పర్యవేక్షణతో కూకట్పల్లిలో వినాయక నిమజ్జనం ఘనంగా, విజయవంతంగా పూర్తయిందని శివ చౌదరి స్పష్టం చేశారు...

# బీసీ కులగణన చారిత్రాత్మకం...




**తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శం...**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

గాంధీభవన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నకాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం, టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణ పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ.. ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు...

## 12న అమరవీరుల స్మారక ఆవిష్కరణను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే మందుల సామేల్. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వెల్లడి...**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

శాలిగౌరారం మండలంలో ఈనెల 12న అమరవీరుల స్మారక ఆవిష్కరణను విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో శాలిగౌరారం వల్లాల గ్రామంలో 1948 లో 10 మంది విద్యార్థులు జాతీయ జెండాను పాఠశాలలో ఎగుర వేసినందుకు రజకారుల చేతిలో హతమైన అమరవీరుల స్మారకార్థం, మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంత రావు చేతుల మీదుగా స్తూపాన్ని నిర్మించారు. అయితే ఆ స్థూపాన్ని పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్,జిల్లామంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్,పలువురు ఈ విగ్రహాలను ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంద న్నారు. కావున ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,నరిగ నరసింహ, మురళి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఎస్.కె ఇంతి యాజ్,అశోక్ రెడ్డి, భూపతి వెంకన్న, మాజీ ఎంపీటీసీ కవిత,రామలింగయ్య,జనార్ధన్, భూపతి అంజయ్య,వేముల గోపీనాథ్,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ మండల కేంద్రంలో బాన్సువాడ డివిజన ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ జి టి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ నుండి ఇతర పాఠశాలలకు ప్రమోషన్, బదిలీల వల్ల ఇతర పాఠశాలకు వెళ్లడంతో ఖాళీగా అయినా ఉపాధ్యాయుల స్థానాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని, సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించేలా ప్రభుత్వం స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటి సంఘం బాన్సువాడ అధ్యక్షులు పవార్ హీరాలాల్,వ ప్రధాన కార్యదర్శి పోతుగంటివార్ హనుమద్లు, బిచ్కుంద మండల అధ్యక్షులు షేక్ ఖయ్యూమ్, కరెలా శ్రీకాంత్, అందే పండరి, సంజయ్ రాథోడ్, కుమ్మరి విట్టల్, సత్యనారాయణ, బక్షిరాం, నంద్యాల రవి కుమార్, నడిమింటి రాములు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా మేనేజర్ తిరుపతి ఆకస్మిక తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్లో కామారెడ్డి ఈయమ్ఈ ఆకస్మికంగా 108, 102, 1962 వాహనాలను తనిఖీ నిర్వహించారు. అన్ని అంబులెన్సుల యందు పరికరాలను తనిఖీ చేసారు. ఉద్యోగులకి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ప్రసాద్, శివకుమార్, పుందరికం, రాజు, కమలాకర్, రమేష్, సుభాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాని పుట్టినరోజు వేడుకలు..

**శుభాకాంక్షలు తెలిపిన కోఆర్డినేటర్ సతీష్ అరోరా..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాని (సర్వేశ్వరరావు) జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, పులి మురళి, రాజశేఖర్ రెడ్డి, శరత్ కుమార్, రాధే శ్యామ్, అనిల్, సత్య ప్రకాష్ , నాగేశ్వరావు, లక్ష్మణ్, పాతూరి గోపి, చిక్కం వంశీ, ప్రకాష్ చౌదరి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, ప్రభాకర్, దినేష్ నాయుడు, మోజెస్, రావెల్ షా, సురేష్ రెడ్డి, సురేష్ వర్మ , జ్యూస్ శ్రీను, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు..

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 09-09-2025



# జిఓ నెంబర్ 99ని సవరించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 99 రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఎస్సి గ్రూప్ 3 లోని మాల, దాని అనుబంధ 26 కులాలకు అన్యాయం జరుగుతుందని జీఓ నెంబర్ 99 ని సవరించి, ఎస్సీ మాల, దాని అనుబంధ 26 కులాలకు న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పిఏ కి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పీఏ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ, జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్ ప్రకారం ఎస్సీ మాల దాని అనుబంధ కులాలు ఎస్సీలలో ప్రయోజనం పొందిన కులాలంటూ పేర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాల, దాని అనుబంధ కులాలను ఎస్సీ కేటగిరి 3లో 26 కులాలుగా పొందుపరిచారని, వాస్తవానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జనాభా లెక్కల ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలని, ఇవేమీ లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం గ్రూపులుగా ఎస్సీ ఒక గ్రూపునకు 15 కులాలు కేటాయించి, ఒక్క శాతం రిజర్వేషన్, ఎస్సీ 2 గ్రూపునకు 18 కులాలు కేటాయించి, తొమ్మిది శాతం రిజర్వేషన్, ఎస్సీ గ్రూప్ 3లో మాల, 26 కులాలకు కేటాయించి, 5 శాతం రిజర్వేషన్ కేటాయించారు. ఈ అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 99 ద్వారా ఎస్సీ లలో రోస్టర్ విధానం జారీచేశారు. దీని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్ 16 ఉన్న మాలలు ప్రస్తుతం 22 పాయింట్ కు మారడం, అది కూడా మహిళా కావడంతో మాలలకు ఇంజనీరింగ్, మెడికల్, పిహెచ్డి ఇతర సీట్లలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందని వివరించారు. ఇటీవల జరిగిన కౌన్సిల్లో ఇది తేటతెల్లమైందని తెలిపారు. భవిష్యత్తులో ఈ కుట్రపూరిత జీఓ తో విద్య, ఉద్యోగాలలో మాల, దాని అనుబంధ కులాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీటిని శాస్త్రీయంగా



పరిశీలించి, గ్రూప్ 3 ఎస్సి కేటగిరికి రోస్టర్ 20 లోపు రెండు పాయింట్లు కేటాయించాలని, రోస్టర్ 22 నుండి నుండి 16 కు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు దాసరి రామన్న, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, జిల్లా కార్యదర్శి గాగుల దుర్గయ్య, పట్టణ అధికార ప్రతినిధి వండ రవి లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు జి వి నరసింహారెడ్డి కి అరుదైన సత్కారం...

### ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



ప్రతిష్టాత్మక జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ జి వి నరసింహారెడ్డి కి సివిల్ ఇంజనీరింగ్ విభాగం లో ఎన్నో విప్లవాత్మక మార్పులతో నూతన పరిశోధనలతో విద్యార్థులను నిబద్ధత నిర్విరామ కృషి తో ఎందరినో ప్రజ్ఞా వంతులుగా తీర్చిదిద్ది ప్రిన్సిపాల్ గా విప్లవాత్మక మార్పులతో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను ప్రణాళిక బద్దంగా తీర్చి దిద్దుతూ సహచరులకు ఉత్తమ పరిజ్ఞానం పంచుతూ పోటీ యుగంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న ప్రిన్సిపాల్ ని ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు అభినందిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు...

## బాలాజీనగర్ డివిజన్‌లో నేచురల్స్ సెలూన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్ లో నేచురల్స్ సెలూన్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వినియోగదారులకు మంచి సర్వీస్ నిస్తూ,కస్టమర్ల మన్నలను పొందాలని, ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకుల ను అభినందించి, వ్యాపారం లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష బాబురావు ప్రభాకర్ గౌడ్,జిల్లా గోపాల్, తదితరులు పాల్గొన్నారు...

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్య తన దరఖాస్తులో జిల్లాలో ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని, నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని, తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని, ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ సంస్థ జి.ఎల్ఎన్ రెడ్డి కి బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డు

### అవార్డును అందజేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### సామాన్య వ్యక్తిగా ఉండి, నేడు వందల మందికి ఉపాధి కల్పించిన జి ఎల్ ఎన్ రెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

వేముల మండలం కుప్పగుట్ట పల్లి గ్రామానికి చెందిన జి. లక్ష్మీనారాయణ రెడ్డి ( జి ఎల్ ఎన్ రెడ్డి ) “” బిజినెస్ ఎక్స్ లెన్స్”” అవార్డును అందుకున్నారు. సేవా రంగంలో విశేష కృషి కి గాను “న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ సంస్థ టర్బో సర్వీసెస్” కు ఎక్సలెంట్ అవార్డు ను అందించారు. రాజ్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో తెలంగాణ లో నిర్వహించిన బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఆ సంస్థ చైర్మన్ జి. లక్ష్మీనారాయణ రెడ్డి కి అందజేశారు. లక్ష్మి నారాయణ రెడ్డి మొదట్లో టర్బో సర్వీసెస్ లో 1400/- రూపాయల కు జీతంతో పనిచేశారు. అప్పటి నుంచి అంచలంచలుగా ఎదిగి 2017 వ సంవత్సరం లో సంస్థలో న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ సంస్థను స్థాపించారు. కూకట్ పల్లి లో ని కెపిహెచ్ బి కాలనీలో కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ స్థాపించిన కొన్ని సంవత్సరాలకే అంచలంచలుగా ఎదిగింది. ఈ సంస్థలో వంద మంది కి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి సేవలు అందిస్తామని జి. లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు...

## పోలీస్ ప్రజావాణిలో జిల్లా ఎస్పీ నరసింహ

### పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలన పోలీసులు ఫిర్యాదుదారుల సమస్యలు వేగంగా పరిష్కరిస్తామని భరోసా

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ పిర్యాదుదారులకు బరోసా కల్పి ంచాలని,అంశాన్ని చట్ట పరిదిలో పరిష్క బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.



## విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పరిగి మోహన్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ డివిజన్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పరిగే మోహన్ రెడ్డిని సోమవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మర్యాదపూర్వకంగా బాన్సువాడ ఏటీవోను కలిసి కార్యవర్గాన్ని పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని విశ్రాంతి ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

## బయ్యన్న వాగు రిజర్వాయర్ స్టేజ్ 2 నుండి...

### ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలు విడుదల...

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**

జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని బయ్యన్న వాగు రిజర్వాయర్ స్టేజ్ 2 నుండి ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై ప్రత్యేక పూజలు చేసి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సారెస్పీ ద్వారా గోదావరి జలాలు విడుదల చేయడంతో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గంలో వేల ఎకరాలు సాగులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదలశాఖ ఈ.ఈ సత్యనారాయణ, అన్ని మండల పార్టీ అధ్యక్షులు అన్ని, డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు నరేష్, కాంగ్రెస్ పార్టీ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ కందుకూరి లక్ష్మయ్య, జమ్లాల్, తిరుమలగిరి డిసిసిబి డైరెక్టర్ పాలెపు చంద్రశేఖర్, జాజిరెడ్డిగూడెం యూత్ కాంగ్రెస్ నాయకులు జలంధర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయండి

### ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టండి...




**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

సోమవారం సాయంత్రం ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎర్రగడ్డ సంషీర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని.. గత కేసిఆర్ పరిపాలనలో జరిగిన అభివృద్ధి ..సంక్షేమం ప్రజలకు గుర్తు చేస్తూ.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న విధ్వంసాన్ని వివరిస్తూ ముందుకు వెళ్లాలని ఇప్పటికే ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ పూర్వవైభవం రావాలన్న ఆశతో ఉన్నారని గుర్తు చేశారు.. దేశంలో ఎక్కడా లేని పథకాలు కళ్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్..అన్ని పండుగలకు ప్రోత్సాహకాలు..అందించారు అని ఆయన అన్నారు...అబద్ధాలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ చెప్పిన ఒక్క హామీ నెరవేర్చలేదు అని ఎద్దేవా చేశారు...ఇవన్నీ కూడా ప్రజల కు వివరించాలి అని తెలిపారు...ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి బిఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా...కార్పొరేటర్ లు ..ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరీ శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్,మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు,తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్, షరీఫ్ బాయ్, కేపీహెచ్ బి డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (09-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/9/2025 6:27 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

**ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గత ఆర్థిక సంవత్సరం 2024-25లో సింగరేణి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు, జెబిసిసిఐ వేజ్ బోర్డ్ సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఏరియాలోని కాసీపేట 1 గని పై యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో సీఎండీ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో కార్మికుల సొంతింటి పథకం అమలు చేయాలని కోరగా, దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ, కార్మికులకు కావలసిన భూమిని ప్రభుత్వంతో మాట్లాడి, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పెర్క్స్ పై ఐటీ కార్మికులకు యాజమాన్యమే చెల్లించాలని, సింగరేణిలో అధికారులకు, కోల్ ఇండియాలో అధికారులకు, కార్మికులకు ఇస్తున్నప్పుడు సింగరేణిలో కార్మికులకు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగ రెండు ఒకే రోజు కావడంతో కార్మికులు పండుగను ఉత్సాహంగా జరుపుకోవడానికి అక్టోబర్ 3న దసరా సెలవు ఇవ్వాలని కోరారు. డిస్మిస్ అయినా జెఎంఈటి లకు తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఇతర ఉద్యోగులు డిస్మిస్ అయిన వారికి ఐదు సంవత్సరాలలో 100 మాస్టర్లు ఉంటే ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న వివిధ క్లర్క్స్, ఏరియా ఆసుపత్రి పారామెడికల్ సిబ్బంది, ఇతర ఖాళీలను త్వరలో భర్తీ చేయుటకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. గనులలో సేఫ్టీ మెటీరియల్ తెప్పించి, కార్మికులకు అందించాలని, కాసీపేట గనిలో రెస్ట్ హాల్, కార్మికులకు లాకర్ బాక్సులు ఏర్పాటు చేయాలని, బ్యాంక్ హెడ్ షెడ్ రిపేర్ చేయించాలన్నారు. కార్మికులు ఉన్న రూములు పాతవి కావడంతో వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని, గనికి వచ్చే రహదారిని వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నెలకొన్న కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడం కోసం సెప్టెంబర్ 12న సీఎండి స్థాయిలో జరిగే సమావేశాలలో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఎండి అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, నాయకులు మీనుగు లక్ష్మీనారాయణ, ఎస్ నాగేశ్వరరావు, వి రాజేందర్, చౌడ లింగయ్య, రఘురాం, ఆడే రవీందర్, ఏరియా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శనివారం రాత్రి బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీలో టీం గరుడా గణేష్ మండలి, రుద్రూర్ మండల కేంద్రంలో శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి 75వ వజ్రోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవ సాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, రుద్రూర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున భక్తులు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ గౌస్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

టీచర్స్ డే సందర్భంగా బాన్సువాడ టీచర్స్ కాలనీ 13వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మొహమ్మద్ గౌస్ కాలనీ లోని టీచర్స్ సాయి రామ్,దాసరి రవీందర్ కి ఘనంగా సన్మానించారు. పవిత్రమైన వృత్తి తో పేద ప్రజల పిల్లలకు చదువు చెప్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారు అని మహమ్మద్ గౌస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్, యనుస్,రాహుల్,నితిన్ రెడ్డి, రిషిత్ , కృష్ణ కాంత్,పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గసమావేశంనిర్వహించారుముఖ్యఅతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్ , విప్ ఆదిశ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అనుబంధ సంఘాల కార్పొరేషన్ ఛైర్మెంలు పాల్గొనడం జరిగింది.

## బాన్సువాడ ఉపాధ్యాయునికి కత్తర్ దేశంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు...




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఈసాబిన్ అలీ కుమారుడు సాలంబిన్ ఈసా సౌదీ అరేబియాకు చెందిన ఖతర్ దేశంలో ఉపాధ్యాయ వృత్తిలో ప్రతిభను కనబరిచి నందుకుగాను అక్కడి ఇండియన్ కల్చర్ సెంటర్ వారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా సాలంబిన్ ఈసా మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన నాకు ఇక్కడి వారు నన్ను ఈ అవార్డుతో సన్మానించినందుకు నేను చాలా సంతోషంగాఉన్నానన్నారు. రాబోయే రోజుల్లో సైతం మన భారత దేశఖ్యాతిని పెంపొందిస్తానని ఆయన అన్నారు. ఈ శుభ సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాలేఖ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ కార్యదర్శి యండి. దావూద్, సాలం బిన్ ఈసాను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## బైరాపూర్ పెద్దగుట్ట భూముల ఆక్రమణ..

**20 ఎకరాలపైగా పోచారం అనుచరులు భూముల ఆక్రమణ**

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు బైరాపూర్ వాసుల ఫిర్యాదు..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన 100 మంది వాహనాలలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయముకు చేరుకొని బైరాపూర్ గ్రామ శివారులోని పెద్దగుట్ట సంబంధించిన భూములను పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరులు ఆక్రమించుకుంటున్నారని జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆక్రమణకు గురైన భూమిని వారి కబ్జాల నుంచి తొలగించి, బైరాపూర్కి విధంగా చూడాలంటూ బైరపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి చేశారు. సుమారుగా 20 ఎకరాలకు పైగా పెద్దగుట్ట భూమిని ఆక్రమించుకున్నారని జిల్లా కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. తక్షణం సమగ్రంగా విచారణ జరిపి, పెద్దగుట్ట భూములను ఆక్రమించుకున్న వారి నుంచి కాపాడాలని వారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## టీజీపీఏ ఉమ్మడి జిల్లాల మీడియా ప్రతినిధిగా కాదేపురం గంగన్న...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మీడియా ప్రతినిధిగా బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాదేపురం గంగన్నను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీజీపీఏ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాదేపురం గంగన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఎన్నికలో భాగంగా తనపై నమ్మకం ఉంచి తనను ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధిగా ఎన్నుకోవడం చాలా సంతోషమని, ఉమ్మడి జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలల్లో గల సమస్యలను అదేవిదంగా విద్యార్థుల చదువు పట్ల కృషి చేస్తానని అన్నారు. తనను ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రతీ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలను తెలిపారు.

## ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)..

ప్రజలకు తెలిసేలా ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదికి ధర్మాసనం సూచించింది. అంతకు ముందు రాకేశ్ ద్వివేది తన వాదనలు వినిపిస్తూ ఈసీఐ.. ఆధార్‌ను ప్రూఫ్‌గా స్వీకరించడానికి అంగీకరించినా.. పిటిషనర్లు దానిని 12వ గుర్తింపు పత్రంగా చేర్చాలని కోరడం దేనికని ప్రశ్నించారు. పౌరసత్వ ధ్రువీకరణ విషయంలో పాస్‌పోర్టుకు ఉన్న విలువ ఆధార్‌కు లేదని చెప్పారు. అలాంటప్పుడు దానిని ఆ జాబితాలో ఎలా చేరుస్తామని చెప్పారు. కాగా బీహార్‌లో చేపట్టిన వివాదాస్పద ఎస్ఐఆర్ రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం విదితమే.

## అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కొల్కులపల్లి పంచాయితీ పరిధిలోని రాజీవ్‌నగర్ తాండకు చెందిన మేరావత్ శ్రీను అలియాస్ చరణ్ కు షాద్‌నగర్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 20 ఏళ్ళ జైలు శిక్ష శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్ నగర్‌కు చెందిన మేరావత్ శ్రీను అలియాస్ చరణ్ పై మాడ్గుల పోలీస్‌స్టేషన్‌లో 2020వ సంవత్సరం జూన్ 16వ తేదీన అత్యాచారం కేసు నెం..66/2020 కింద సెక్షన్376(2), 376(3),323 ఐపీసీ అండ్ సెక్షన్: 5,6 ఆఫ్ ఫోక్సో సెక్షన్ల కింద అప్పటి సీఐ సైదులు, ఎస్సై ఉపేందర్‌రావులు కేసు నమోదు చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎల్లారం ప్రధానోపాధ్యాయుడు షేఖ్. అహ్మద్..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం ఎల్లారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ్మద్ వివిధ పాఠశాలల్లో డిప్టేషన్ పై బోధించి పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గారు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పట్ట బద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి , గ్రంథాలయ సొసైటీ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి గారు,అదనపు కలెక్టర్లు కిరణ్మయి ,బిచ్కుంద యం. ఇ. ఓ శ్రీనివాస్ రెడ్డి , తోపాటు ఎస్ జి టి యునియన్ జిల్లా అద్యక్షులు రాములు , యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శిఅయ్యాల.సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

# సహస్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు చేతులెత్తి మొక్కాల్సిందే

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సహస్ర ఫౌండేషన్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



కొత్తగూడ : ఇటీవలే అనారోగ్య కారణముగా మృతి చెందిన వెంపెల్లి సందీప్ కుటుంబానికి అండగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెయింటర్ దాసరి శ్రీనివాసులు ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు హరిబాబు పక్షాన నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి సహస్ర ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) మండల అధ్యక్షులు ఎస్ కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వమని తోటి వారికి సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందని ఎన్నో ఏళ్లుగా సహస్ర ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్వితీయమని గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణాలలో సైతం అనాధ పిల్లలను, పేద విద్యార్థులకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు సమాజ సేవలో కూడా పాలుపంచుకోవడం గొప్ప విశేషమని అన్నారు. మానవ హక్కులను పరిరక్షించడం, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహస్ర ఫౌండేషన్ సేవలు నైతిక విలువలను పెంపొందించే విధంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్, సాయి, చింటూ,శివరాజ్,ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి , గంగిశెట్టి.రాకేష్ వర్మ,తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్ అలీ,అశోక్, గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు ప్రశాంత్, సతీష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
09-09-2025
5

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చుని, ప్రశాంతంగా జీవించవచ్చుని తెలిపారు. తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ, క్రమశిక్షణ,



ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అధునాతన సాంకేతికత వైపుగా విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో 30 నుండి 35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఒక పూర్తి తరాన్ని చూస్తారని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో వ్యవహరించి వారి భవిష్యత్తుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు నేర్చుకునే విద్య సక్రమంగా ఉన్నట్లయితే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారి ఎదుగుదలతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ



గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని, బడిబాట కార్యక్రమం నిర్వహించడం ద్వారా బడి మానివేసిన పిల్లలు, బడి బయటి పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముఖ గుర్తింపుతో హాజరు తీసుకోవడంతో ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థుల హాజరు సక్రమంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారా లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు 40 శాతం లాభాల వాటా ప్రకటించాలి

## కార్మికుల హక్కుల పరిరక్షణకై దీర్ఘకాలిక ఆందోళనలు

## బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:-

సింగరేణి సంస్థకు గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాల నుండి కార్మికులకు 40 శాతం లాభాల వాటా ప్రకటించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఉన్న బొగ్గు గని కార్మికులు, సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, బొగ్గు సంస్థల సంరక్షణ కోసం బిఎంఎస్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఏరియాలో సైతం సమావేశాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలోని బొగ్గు గనులలో కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ సిస్టంతో 80 శాతం బొగ్గును వెలికి తీయడం జరుగుతుందని, ఇది ఇలాగే కొనసాగితే పర్మనెంట్ కార్మికుడిని మనుగడ మీద ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గనులలో బొగ్గును పర్మనెంట్ కార్మికులతోనే తీసే విధంగా చర్యలు చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి వేల కోట్ల రూపాయల టర్నోవర్ వచ్చిందని, మే నెలలో ప్రకటించాల్సిన లాభాల వాటాను జాప్యం చేస్తూ, ప్రకటించలేదని, సెప్టెంబర్ మాసంలో ఖచ్చితంగా 40 శాతం లాభాల వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ రాజ్, ఏరియా ఉపాధ్యక్షుడు దొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి జివి ప్రదీప్ కుమార్, నాయకులు మంద రజనీకాంత్, వేణుగోపాల్, అనిరుధ్, సాయికిరణ్ లు పాల్గొన్నారు.

# మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు తనిఖీ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సోమవారం రోజున మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస చింతకాని మండలంలోని చింతకాని మరియు నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలను తనిఖీ చేయడం జరిగింది .గోదాములో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు స్టాక్ బోర్డులు మరియు పీవోష్ మిషన్ లో ఉన్న స్టాకును పరిశీలించడం జరిగింది. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని తెలిపినారు. రైతులు ప్రస్తుతం పంటలకు సరిపడా మోతాదు మాత్రమే యూరియా వాడుకోవాలని, మరియు యూరియా దొరకదని అపోహలో పెంచుకొని ఉపయోగించకుండా ఇళ్లల్లో దాచిపెట్టుకో రాదని సూచించారు. దీని వలన ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని తెలిపినారు అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇళ్లలో నిలువ పెట్టరాదని కోరినారు. సరిపడా యూరియా వస్తుందని తెలిపినారు మరియు నానో యూరియా కలుగు ఉ



పయోగాలను గురించి రైతులకు వివరించడం జరిగింది.నాగులవంచ సొసైటీ కార్యదర్శి యలమడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల పరిశీలన.



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో హనుమాజీపేట్ పీహెచ్సీ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలను పరిశీలించడం జరిగింది. పిహెచ్సి వైద్యులు ఇమ్రాన్ గర్భిణీ స్త్రీలను పరిశీలించి, ఆరోగ్య సూచనలు అందించారు. అవసరమగు మందులను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పాప,ఎం ఎల్ హెచ్ పి తిరుమలేష్, ఆరోగ్య కార్యకర్తలు దుర్గామణి,సావిత్రి, శోభతో పాటు ఆశ వర్కర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 10 నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెట్టి చాకిరి విముక్తి, దున్నేవారికి భూమి అనే నినాదంతో తెలంగాణ ప్రాంతంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విశిష్టతను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడం కోసం సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జిల్లాలో సదస్సులు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమర జీవి చాకలి ఐలమ్మ వర్ధంతి అయిన సెప్టెంబర్ 10 నుంచి వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వెట్టిచాకిరిలో మగ్గుతున్న ప్రజలను విముక్తి చేసిందని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ పోరాటం దేశంలో అనేక పోరాటాలు కేంద్ర బిందువుగా మారిందన్నారు. నైజం, రజాకార్లు, దేశ్ ముఖ్, భూస్వాముల దుర్మార్గాలపై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజలు చేసిన పోరాటాలు అనేక ఫలితాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పోరాటంతో సంబంధం లేని బీజేపీ మతోన్మాద పార్టీ నేడు సాయుధ పోరాట విశిష్టతను, అది సాధించిన ఫలితాలను కనుమరుగు చేయడం కోసం హిందూ, ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దేశంలో ప్రజల చేతుల్లో ఉన్న భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు దొడ్డి దారిన చట్టాలు చేయడం జరుగుతుందని, దీంతో భూమి ప్రజల చేతుల్లో కార్పొరేట్ అధిపతుల చేతులోకి వెళ్లబోతుందన్నారు. సాయుధ పోరాట విశిష్టతను, సాధించిన ఫలితాలను ప్రజలకు వివరిస్తూ, బిజెపి కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టడం కోసం, పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నిర్వహించు వారోత్సవాలను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనికరపు అశోక్, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, నాయకులు పి రాములు ఎం చందర్ లు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజామాబాద్ మాజీ డిసిసిబి చైర్మన్, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి .

# చదరంగం పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ చదరంగం అసోసియేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బురదగూడెంలో గల లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 13న ఎస్ఆర్ఆర్ సౌజన్యంతో నిర్వహించు ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల అండర్ - 15 చదరంగం ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీల్లో చదరంగం క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య, ఉపాధ్యక్షుడు డి కృష్ణ చైతన్య ఆచార్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక విధానం స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, అండర్ - 15 విభాగం నుండి ఇరువురు బాలురులు, ఇరువురు బాలికలు మొత్తం 4గురు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఏజ్ గ్రూప్ ల నుండి అండర్ 9, 11, 13, 15, 17 ల వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు చెస్ సెట్స్ వెంట తీసుకోని రాకూడదని, అందరికి చెస్ బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు సెప్టెంబర్ 13న ఉదయం 9 గంటల 30 నిమిషాల లోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు బి ప్రశాంత్ సెల్ నెంబర్ 6305502409 నందు సంప్రదించాలని సూచించారు.

# లక్షట్టిపేట్ బీసీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని లక్షట్టిపేట్ బీసీ హాస్టల్ వార్డెన్ బి శ్రీనివాస్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని, అతనిని సస్పెండ్ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్షట్టిపేట్ బీసీ హాస్టల్ వార్డెన్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, స్థానికంగా అందుబాటులో ఉండకుండా, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, విద్యార్థులు పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో ఇటీవల కొంతమంది బయట వ్యక్తులు హాస్టల్లో చొరబడి, విద్యార్థులపై దాడి చేశారని ఆరోపించారు. ఇటువంటి సంఘటన జరిగినప్పటికీ వార్డెన్ ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేదన్నారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. వార్డెన్ విద్యార్హతపై అనుమానాలు ఉన్నాయని, అతని డిగ్రీ, బిఈడి ధృవీకరణ పత్రాలపై సైతం విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకంగా విచారం జరిపి, అతనిపై చట్ట ప్రకారం తీసుకోవాలని కోరారు.

# ఘనంగా వీ.సి.ఏ, పీ.సీ డే




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 6న జరుపుకునే వాలంటరీ కస్టమర్ అసోసియేషన్, ప్రొఫెషనల్ కస్టమర్ యాక్టివిస్టుల డే సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ప్రముఖ వైద్యులు విష్ ఫర్టిలిటీ డాక్టర్ టి. కిరణ హాస్పిటల్లో ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య సిసిఐ తెలంగాణ, ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీసీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి రాజుల రామనాథం, సౌత్ ఉపాధ్యక్షులు తంగనపల్లి శ్రీనివాస్, ఇందర్ వినియోగ దారుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు పెందొట అనిల్ వీరి ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు. ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వివిధ వినియోగ దారుల సంఘాల ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి ఏటా సెప్టెంబర్ 6వ తేదీ నుంచి 9 వరకు దేశవ్యాప్తంగా వాలంటరీ కన్స్యూమర్ అసోసియేషన, ప్రొఫెషనల్ కన్స్యూమర్ ఆక్టివిస్తుల, సంక్షేమం కోరుతూ నిర్వహించడం కోసం జాతీయస్థాయిలో ఒక కమిటీని ఏర్పరచుకోవడం జరిగింది. ఆ కమిటీ ఆదేశానుసారం దేశవ్యాప్తంగా వినియోగదారుల సంఘాలు ఈ రోజున జరుపుకుంటూ సీనియర్ కన్స్యూమర్ యాక్టివిసులు నిర్వహించారు. సీసీఐ తెలంగాణ, ఏఐసిడబ్ల్యుసి, తదితర ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి రాజుల రామనాథం, సౌత్ ఉపాధ్యక్షులు తంగనపల్లి శ్రీనివాస్, వినియోగ దారుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు పెందొట అనిల్, ఉపాధ్యక్షుడు వర్మ, జిల్లా సంయుక్త కార్యదర్శిలు మహాదేవుని శ్రీనివాస్, నరసింహ చారి, తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

TIMES OF VARTHA (09-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/9/2025 6:27 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సొంతింటి కలకే జరిగే అభిప్రాయ ఓటింగ్లో పాల్గొనాలి

**రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి**

**35 శాతం లాభాల వాటా ప్రకటించాలి**

**ఎస్సిఈయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కల పై కార్మికులు తమ అభిప్రాయాన్ని తెలిపేందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటింగ్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, వారి అభిప్రాయాన్ని తెలియజేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. సోమవారం జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 5 గనిపై యూనియన్ నాయకుడు మిడివెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిప్రాయ ఓటింగ్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల్లో సొంత ఇంటి కలపై నిర్వహించు ఓటింగ్లో కార్మికులు పాల్గొని, వారి అభిప్రాయాన్ని తెలియజేయాలని, అదేవిధంగా సెప్టెంబర్ 15న జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించూ ధర్నా ను సైతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణికి ఎన్ని కోట్లు లాభాలు వచ్చాయో ప్రకటించి, అందులో నుండి కార్మికులకు వెంటనే 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెర్క్స్ పై ఐటీ మినహాయించాలని, మారుపేరులు సరి చేయాలని కోరారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. క్లరికల్ పరీక్షల త్వరగా నిర్వహించాలని, పదోన్నతి పాలసీ మార్చాలని, తదితర సమస్యలపై సిఐటియు చేయు ధర్నాను విజయవంతం చేయాలన్నారు. యూనియన్లకు అతీతంగా కార్మికులు అభిప్రాయ ఓటింగ్ లో పాల్గొని, సొంతింటి కల నెరవేర్చక కాకపోతే దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమైన సూచనలు పంపించాలని కోరారు. ఒకవైపు ప్రతిపక్షాలు ఆందోళనలు, ధర్నాలు చేస్తుంటే, దసరా దగ్గర పడుతున్న ఇంకా లాభాల వాటా ప్రకటింప చేయించకపోవడం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు సిగ్గుచేటు అని, వెంటనే యాజమాన్యంచే వాస్తవ లాభాలను ప్రకటింపజేసి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంపై గతంలో పోరాటం చేసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నేడు వినతి పత్రాలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని, యాజమాన్యంపై పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, వెంగళ శ్రీనివాస్, గని పిట్ కార్య దర్శి చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్,ఇప్ప నరేష్, సిహెచ్ తిరుపతి, పోతు వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నవభారత సాక్షరత

**జిల్లా వయోజన విద్యాధికారి ఎ పురుషోత్తం నాయక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి**



జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నవభారత సాక్షరతా కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్ తెలిపారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని గల ప్రధాన మంత్రి మోడల్ స్కూల్ లో(ఆదర్శ పాఠశాల)విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి అక్షరాస్యులుగా మారేందుకు నవభారత సాక్షరత కార్యక్రమం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను, 3 వేల 13 మంది వాలంటీర్లను ఉల్లాస్ యాప్ లో నమోదు చేసి, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే గ్రామాలలో అక్షర కేంద్రాల ద్వారా వయోజనులకు చదువు నేర్పించడం జరుగుతుందని, రానున్న 2 సంవత్సరాలలో మంచిర్యాలను 100 శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అనంతరం అక్షరాస్యతపై విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలు, సెర్ప్ సిబ్బందికి నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్, మండల విద్యాధికారి దత్తు మూర్తి, పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పెద్దన్న, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు సోత్కు సుదర్శన్, శ్రీనివాస్, ఏపిఎం, డిపిఎం లు శాంకరి, జనార్ధన్, సుమన్ లు పాల్గొన్నారు.

# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని లక్షెట్టిపేట్ మండల కేంద్రంలోని బోట్లకుంట చెరువు మత్తడిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేసి, చెరువు పరిధిలోని ఇందిరమ్మ గద్దె, సాగునీటి కాలువను కబ్జా చేసి, అమ్మకాలు నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేందర్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బోట్లకుంట చెరువు గొలుసుకట్టు ద్వారా గంపల పల్లి చెరువు నుండి సాగునీరు ప్రవహించేది అని, ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు మత్తడిని ధ్వంసం చేసి, భూమిని కబ్జా చేసి, అమ్మకాలు సాగిస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు.



# రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

**మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా 40 శాతం రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా మండలానికి 135 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిలో 101 బ్యాటరీ, మ్యాన్యువల్, ఫూట్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు, 18 పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు, 6 రొటోవేటర్లు, 1 సీడ్ కంఫర్టీ డ్రిల్లు, 6 డిస్క్ హారో, కల్టివేటర్లు, ప్లవ్, కేజ్ వీల్స్, రోటోపడ్లర్, 1 పవర్ వీడర్, 1 బ్రష్ కట్టర్, 1 పవర్ టిల్లర్ మంజూర్ అయినవి వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెప్టెంబర్ 13 లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు వేదికలో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. దరఖాస్తు కొరకు రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, పాసుపోర్ట్ ఫోటో తీసుకురాగలరని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# "ఫిజియోథెరపీ అత్యంత అవసరమైన వైద్య సేవగా మారింది"

**ఫిజియోథెరపీ భవన నిర్మాణానికి కృషి చేస్తా**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




ఆధునిక మానవ జీవన విధానంలో ఫిజియోథెరపీ అత్యంత అవసరమైన వైద్య సేవగా మారిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన వరల్డ్ ఫిజియోథెరపీ దినోత్సవం కార్యక్రమానికి అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఫిజియోథెరపిస్టులు అందిస్తున్న సేవలు అభినంద నీయమని పేర్కొన్నారు. 2025 ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ థీమ్ ఆరోగ్యకరమైన వృద్ధాప్యం ఇది బలహీనత, పడిపోవడాన్ని నివారించడంపై ప్రత్యేక దృష్టి పెడుతుందని దీని చేరే దిశగా మరింత సేవలు అందించాలని అన్నారు. ఫిజియోథెరపీ డాక్టర్లను, విద్యార్థుల కార్యకలాపాలను మరింత ప్రోత్సహించే దిశగా ఇందూర్ నగరంలో సొంత భవనానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ జి. శివ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. ప్రమోద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి. సందీప్ కుమార్, డాక్టర్ ఎమ్. కీర్తి, డాక్టర్ అశ్విని జోషి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఫిజియోథెరపీ డాక్టర్స్ తదితరులున్నారు.

# ఓటర్ జాబితా నుండి పేర్లు తొలగించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలో ఉంటూ గ్రామీణ ప్రాంతంలో ఓటు హక్కు పొందిన వారి పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మందమర్రి పట్టణం మున్సిపల్ ఎన్నికలకు నోచుకోక పోవడం వల్ల స్థానిక ఎన్నికల నేపథ్యంలో పట్టణానికి చెందిన వివిధ పార్టీల కొందరు నాయకులు వారు, వారి కుటుంబ సభ్యుల ఓటు హక్కును మండలం లోని సారంగపల్లి, వెంకటాపూర్, అందుగులపేట తదితర గ్రామీణ ప్రాంతాలలో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. వీరు గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదేవిధంగా పోటీ చేశారని, మరలా పోటీ చేయడానికే వారి ఓటును గ్రామీణ ప్రాంతానికి బదిలీ చేసుకున్నారని తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతంలో స్థానికంగా ఉన్న వారికి అన్యాయం జరుగుతుందన్నారు. పట్టణానికి చెందిన అనర్హులను గుర్తించి, ఓటర్ జాబితా నుండి వారి ఓట్లను తొలగించి, స్థానికంగా ఉన్న వారికి న్యాయం చేయాలని కోరారు.

# సెప్టెంబర్ 10న ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ పురుషోత్తం సోమవారం ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# "10న తుది ఓటరు జాబితా"

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగు తుందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, పార్టీల ప్రతినిధులున్నారు.

# "ప్రజావాణికి 114 ఫిర్యాదులు"

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ కు అలయ్ బలయ్ ఆహ్వానం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను హర్యానా మాజీ గవర్నర్, మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి తన ఆత్మకథ "ప్రజలే నా ఆత్మకథ" పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో అక్టోబర్ 3న ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే "ఆలయ్ బలయ్" కార్యక్రమానికి టీపీసీసీ చీఫ్ను దత్తాత్రేయ ఆహ్వానించారు. ప్రేమ, ఆప్యాయత, సోదరభావాన్ని చాటే ఈ ప్రత్యేక సాంస్కృతిక సమ్మేళనం ఎంతో గొప్పదని మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు.

# సిపిగెట్లో 51317 మంది ఉత్తీర్ణత

రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలు, వాటి అనుబంధ కళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పిజి ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సిపిగెట్ 2025)లో 93.83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పరీక్షకు మొత్తం 63,076 మంది దరఖాస్తు చేసుకోగా, 54,692 మంది హాజరయ్యారు. అందులో 51,317 (93.83 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిలో 18,573 మంది అబ్బాయిలు ఉంటే, 32,743 మంది అమ్మాయిలు ఉన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం, సిపిగెట్ కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డితో కలిసి సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సిపిగెట్ 2025 ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ఎస్కె మహమూద్, ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్. ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ షెడ్యూల్ను సిపిగెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి ప్రకటించారు. సిపిగెట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 10 నుంచి 15 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

TIMES OF VARTHA (09-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/9/2025 6:28 AM Page 7



# “ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత్ ఆర్థిక వ్యవస్థ”

**జిఎస్టి పై గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలకు ఇది ఒక చెంపపెట్టు**

**జీఎస్టీ 18% తగ్గింపు రాబోయే నూతన సాంకేతిక రంగాన్ని మరింత అభివృద్ధికి దోహదం**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**బిజెపి ఇందూరు శాఖ ఆధ్వర్యంలో నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం**



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశాప్రజలకు దీపావళి కానుకగా నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ రిఫామ్స్ ను అందజేసినందుకు కృతజ్ఞతలు తెలుపు బిజెపి ఇందూర్ అర్బన్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా నిర్మల సీతారామన్ చిత్రపటానికి గాంధీ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు జిఎస్టి పై గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలకు ఇది ఒక చెంపపెట్టని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఉపయోగించే షాంపూ డబ్బా దగ్గరి నుంచి లగ్జరీ కార్ల వరకు భారీ ఊరట కల్పించారాని హర్షం వ్యక్తం చేసారు. దీని మూలాన సామాన్యులకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరలో రానున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యాపార రంగాలకు మోదీ సర్కార్ దీపాలికి పెద్ద కానుక ప్రకటించడం పట్ల దేశమంతా ముందే పండుగ సంబరాలు మొదలైనాయని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య, జీవిత భీమాలతో పాటు 33 రకాల అత్యవసర మందులపై జీరో జీఎస్టీ ఒక విప్లవత్మక నిర్ణయం అన్నారు. విద్య రంగ సామాగ్రి పై జీరో జిఎస్టి, జీఎస్టీ 18% నుంచి 5% కి తగ్గింపుతో వ్యవసాయ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి తగ్గింపు ఇది రాబోయే నూతన సాంకేతిక రంగాన్ని మరింత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. రాహుల్ గాంధీ, కొంత మంది రాజకీయ నాయకులు డెడ్ ఎకానమీ అని హేళన చేసిన వారికీ చెంప చెల్లుమానేల మోదీ తీసుకొస్తున్న ఆర్థిక సంస్కరణలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. 11 ఏండ్ల మోదీ పరిపాలనలో ఎన్నో విప్లవత్మక విజయాలు అందులో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి అతి తొందర్లో 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోబోతుందని అన్నారు. ప్రపంచదేశాలు సైతం భారత్ ఆర్థిక వ్యవస్థను చూసి నివ్వేర పోతున్నాయని, ప్రపంచ అగ్రదేశాలుగా చలామణి అవుతున్న అమెరికా, చైనా దేశాల కపట ప్రేమ, తల పొగరుకు సమాధానంగా భారతదేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువులను ఉపయోగించి భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. మేక్ ఇన్ ఇండియాలో భాగస్వాములు అవుతూ మన దేశ ఉత్పత్తులు పెంచి, గ్రామీణ స్థాయి నుంచి మహిళను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దాలన్న మోదీ సంకల్పానికి తోడ్పాటు చేకూరుద్దామని తెలిపారు. 2047 వరకు భారత్ ను ప్రపంచదేశాల్లో అగ్రదేశాంగా నిలబెట్టే దిశగా మనం ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, జిల్లాప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బంటు రాము, న్యాలం రాజు, జ్యోతి, వనిత మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నంకు డాక్టరేట్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగరత్నం రసాయన శాస్త్రంలో “పాలిమర్ మాట్రిక్స్ తో ఔషధాలను జతచేసి వాటి జీవప్రక్రియలపై అధ్యయనం” అనే అంశంపై ప్రొఫెసర్ ఎస్. బి. పట్వారీ పర్యవేక్షణలో పరిశోధన చేసి, ఎస్.ఆర్.టి.ఎం. యూనివర్శిటీ, నాందేడ్ నుంచి పి.హెచ్.డి. పట్టా అందుకున్నారు. కళాశాలలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన వైస్ ప్రిన్సిపాల్ ఛాంబర్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల “స్టాఫ్ క్లబ్” ఆధ్వర్యంలో డాక్టర్ రంగరత్నంను ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇద్దరం కలిసి పని చేశామని, బోధనలో నిష్ణాతులని, బోధన్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన పరిపాలన అనుభవం గల సీనియర్ అధ్యాపకులైనప్పటికీ క్రమం తప్పకుండా విద్యార్థులకు తరగతులు తీసుకుంటారని, త్వరలోనే ప్రిన్సిపాల్ గా పదోన్నతి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్, పీఆర్.ఓ. డాక్టర్ దండుస్వామి, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, వివిధ విభాగం అధిపతులు డాక్టర్ రంజిత, వినాయ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ జయప్రసాద్, ఉమా కిరణ్, బాలమణి, రాహుల్, రమేష్ గౌడ్, అనసూయ, అధ్యాపకులు వేణుగోపాల్, ప్రతిభ, గంగాధర్, వెంకటరమణ, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఏ.ఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయ భాస్కర్, తదితర కార్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా గోపిడి స్రవంతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గోపిడి స్రవంతి రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రసాద్ నడ్డా రాష్ట్రవ్యాప్తంగా నియమితులైన వారి జాబితాను ప్రకటిం చారు. తనను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షు డు రాంచందర్ రావుకు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతలు అప్పగించినందుకు భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు నా శాయాశక్తులా మరింత చిత్తశుద్ధితో పని చేస్తానని స్రవంతి రెడ్డి తెలిపారు.

# ముత్యాల చెరువు రిజర్వాయర్ పునర్ నిర్మాణం చేయకూడదు

**ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతి**

**భూగర్భ జలాలు ఉండేటట్టు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

గత నెల 28న భారీ వర్షాల కారణంగా ఓన్నజీ పేట గ్రామ శివారులో ఉన్న ముత్యాల చెరువు రిజర్వాయర్ తెగిపోవడం జరిగిన విషయం తెలిసిందే. ఈ ముత్యాల చెరును పునర్నిర్మానం చేయవద్దని చెరువు కింద ఉన్న గ్రామల ప్రజలు సోమవారం రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. భారీ వర్షాలతో ముత్యాల చెరువు తెగిపోవడంతో బీరప్ప తాండ, మద్దుల తండా, వాడి, సీతాయిపేట్ తండా, సీతాయిపేట్, కొందూరు, వాల్గొట్, భీమ్గల్, గ్రామాలకు ఈ ముత్యాల చెరువు ఉండడం వలన చాలా నష్టం జరిగిందని, పంట నష్టం, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వివరించారు. అలాగే ఇల్లు కూలిపోవడం, కరెంటు మోటార్లు ధ్వంసం కావడం, రోడ్డు ధ్వంసం కావడం, వంటివి జరిగినవన్నీ, పంట పొలాలు మళ్లీ సాగులోకి రాకుండా అయినావని వివిధ గ్రామాల కమిటీలు, వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి తెలిపారు. ఈ రిజర్వాయర్ వల్ల అన్ని గ్రామాలకు ప్రాణా అని ఉంది కనుక నిర్మాణం చేయవద్దని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి విన్నవించుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ముత్యాల చెరువును పునః నిర్మాణం చేయడమా లేదా ఆపివేయడమా అనేది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లతో రివ్యూ చేసి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ముత్యాల చెరువుకు మత్తడి నిర్మించి హాన్నాజీ పెట్ చెరువులు నిండేల ముత్యాల చెరువు కింద చెక్ డ్యాంలు కట్టి, వాటర్ ప్రెషర్ తగ్గేలా చేస్తామని దీంతో గ్రౌండ్ వాటర్ కూడా పెరుగుతుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో వాడి, బీరప్ప తాండ, మద్దుల తండా, సీతాయిపేట్ తండా, సీతాయిపేట్, కొందూరు, వాల్గొట్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, కొత్త వెంకట్ రెడ్డి, గంగారెడ్డి, భాస్కర్, కొందూరు రమేష్, దండు నర్సయ్య, గజ్జల సంతోష్, లింగాపురం సాయిలు, సతీష్, చిన్న వాల్గాట్ విడిసి చైర్మన్ గంగారెడ్డి, కర్క రమేష్, కాటం నర్సయ్య, రవీందర్, గంగ మోహన్, సాయి కిరణ్, గంగాధర్, రామచందర్, గజ్జల రమేష్, ముస్తఫా, శివ లింగం, నవీన్ రెడ్డి, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భౌతికకాయానికి నివాళులు అర్పించిన లింగాల



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం చిన్న మండవ టిఆర్ఎస్ నాయకులు శెట్టిపల్లి పాండు రంగారావు మరణించడం తో వారి భౌతికకాయానికి చింతకాని,చిన్నమండవ టిఆర్ఎస్ నాయకుల తో కలసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు .

# “క్రీడల నిర్వహణలో పారదర్శకత పాటించాలి”





**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అనే వ్యత్యాసం లేకుండా క్రీడలు నిర్వహించాలి**

**జాతీయస్థాయిలో మెడల్స్ తో రాణించడం అభినందనీయం**

**జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

అంతర్ పాఠశాలల క్రీడల నిర్వహణ విషయంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు అనే వ్యత్యాసం లేకుండా క్రీడా పోటీలను పారదర్శకంగా నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్ నిర్వాహకులకు సూచించారు. 2025 - 26 విద్య సంవత్సరానికి గాను జిల్లా క్రీడల నిర్వహణ కార్యదర్శి నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల వార్షిక సమావేశానికి డిఇఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య వ్యత్యాసం లేకుండా క్రీడా పోటీలను నియమ నిబంధనలతో నిర్వహించాలని వ్యాయామ ఉపాధ్యాయులను సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డి సి ఈ బి సెక్రటరీ బి. సీతయ్య మాట్లాడుతూ క్రీడా రుసుము ఇంకా ఎవరైనా చెల్లించని వారు ఉంటే త్వరగా చెల్లించి క్రీడలను దిగ్విజయంగా నిర్వహించేటట్లు తోడ్పడతారని పాఠశాల యాజమాన్యాలకు పాఠశాల ప్రిన్సిపల్ లకు తెలియజేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలోని స్థానిక టీఎన్జీఎస్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి నాగమణి 2024 - 25 సంవత్సర బడ్జెట్, జమ ఖర్చుల వివరాల నివేదికను సమర్పించారు. నివేదికను వ్యాయామ ఉపాధ్యాయులందరూ చప్పట్లతో స్వాగతించారు. గత సంవత్సరం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడంలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయి పతకాలను సాధించిన క్రీడాకారులను విద్యాశాఖ అధికారి అశోక్ సన్మానించారు. ఇందులో భాగంగానే డిసెంబర్ నెలలో రిటైర్డ్ కానున్న వీరేందర్ ఫిజికల్ డైరెక్టర్ సంగం, మార్చి నెలలో పదవీ విరమణ పొందుతున్న మోహన్ ఫిజికల్ డైరెక్టర్ ఎడపల్లి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిజిపేట అధ్యక్షకార్యదర్శులు గోపిరెడ్డి శ్రీనివాస్, పీడీపీఈటి అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు ఎన్. శ్రీనివాస్, కృష్ణంరాజు, రాజు, భారతి, ఇందిరా, నీరజ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేస్తున్న సిపిఎం కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

విద్యుత్ పోరాట యోధుడు కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి సందర్భంగా ఖానాపురం హవేలి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరం. ప్రజా పోరాటాలు ఉద్యమాల లోనే కాకుండా ప్రజా సేవ కార్యక్రమాలలో సహితం ముందు ఉంటూ రక్త ధానం చేస్తున్న చింతకాని సిపిఎం కార్యకర్తలు, నాయకులు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా బసవాపురం లక్ష్మీ నరసయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షునిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బసవాపురం లక్ష్మీ నరసయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రసాద్ నడ్డా రాష్ట్రవ్యాప్తంగా నియమితులైన వారి జాబితాను వెల్లడించారు. తనను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇదివరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షునిగా, పక్కా జిల్లా ప్రభారీగా లక్ష్మీ నరసయ్య పలు హోదాలను నిర్వర్తించారు. ఈ బాధ్యతలు అప్పగించినందుకు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు బాధ్యతగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని బసవాపురం లక్ష్మీ నరసయ్య అన్నారు.



# ఏడురోజులపాటు సీతాకాల సమావేశాలు




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

నిజామాబాద్ కంఠేశ్వర్ ఉమెన్స్ కళాశాల వారు నిర్వహించే జాతీయ సేవాపతకం లో భాగంగా, శీతాకాల సమావేశలు ఏడురోజులు పాటు నిర్వాహంచబడుతాయని . ఉమెన్స్ కళాశాల వారు తెలియజేశారు.ఈ సమావేశాలలో మొదటిరోజు ముత్యంపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా మండల అభివృద్ధి అధికారి ఎం. బ్రహ్మానందం హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఈయనతోపాటు మహిళ కళాశాల ప్రిన్సిపాల్ భారతి రెడ్డి, అమ్రాద్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, కళాశాల సిబ్బంది, విశ్రాంత ఆఫీసర్స్, ఎన్ ఎస్ ఎస్ వాలింటర్స్, గ్రామపెద్దలు పాల్గొన్నారు

TIMES OF VARTHA (09-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/9/2025 6:28 AM Page 8



# బోనకల్ మండలంలో బీఆర్ఎస్‌కు షాక్ కారు దిగి హస్తం గూటికి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో భారీ చేరికలు

### క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతున్న కాంగ్రెస్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మధిర నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ మారుతోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా సోమవారం నాడు గాంధీ భవన్ లో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో బోనకల్ మండలానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో జరగుతున్న అభివృద్ధి, సామాన్యులకు సైతం అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో, కొండబాల కోటేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివా సరెడ్డి, ఆత్మా కమిటీ ఛైర్మన్ కర్నాటి రామ కోటేశ్వర రావు, టిపిసిసి సభ్యులు పడిపల్లి కిషోర్ కుమార్ , బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, , నూతి సత్యనారాయణ, వడ్డే నారాయణ రావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు,బద్రు నాయక్ తదితరులున్నారు.



## ఓటర్ జాబితాపై అఖిలపక్ష సమావేశం

### నిర్వహించిన ఎంపీడీవో రమాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో బోనకల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఆర్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాపై చర్చించారు ఎంపీటీసీలు వారీగా జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు ఓటర్ల మార్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అభ్యంతరాలును స్వీకరించి తుది జాబితాను విడుదల చేస్తామన్నారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 68 దరఖాస్తులు

### ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర

టైమ్స్ ఆఫ్ వార్త-ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిరవహించిన దర్బార్లో వివిధ మండలాల నుంచి వచ్చిన ఆర్జీదారుల నుండి అర్జీలను ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, అర్ డి వో స్రవంతి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 68 దరఖాస్తులు రావడం తో సంబధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలు జిల్లా అధికారులు, ఎవో వర్ణ , రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 100రోజుల్లో మేడారంలో అభివృద్ధి పనులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అన్ని దేవాలయా ల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతో పాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రా యాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో భాగంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు సిఎంకు వివరించారు.

మేడారానికి వస్తా : మేడారం మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యం గా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సిఎం రేవంత్‌రెడ్డి, పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండే లా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాల వారీ గా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూ పొందించాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా నని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించి సిఎం పలు సూచనలు చేశారు.

## కొల్‌కతాలో 20ఏళ్ల మహిళపై గ్యాంగ్ రేప్

తన పుట్టిన రోజున అంటే సెప్టెంబర్ 5 శుక్రవారం నాడు తనకు పరిచయస్తులైన ఇద్దరు తనపై అత్యాచారం చేశారని హరిదేవ్ పూర్ కు చెందిన 20 ఏళ్ల మహిళ ఆరోపించింది. చందన్ మాలిక్, ద్విప్ బిస్వాస్ ఈ దారుణానికి పాల్పడినట్లు ఆరోపణ ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నిందితులు బాధితిరాలిని రీజెంట్ పార్క్ ప్రాంతంలోని ఒక ప్లాట్ కు తీసుకువెళ్లారు. ఆమె తన పుట్టినరోజు అని చెప్పడంతో వారు కలిసి భోంచేశారు. తర్వాత ఆమె ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించగా, తలుపులు లాక్ చేసి తనపై అత్యాచారం చేశారని ఆమె ఆరోపించింది. మర్నాడు ఉదయం ఆమె తప్పించుకుని ఇంటికి చేరిన తర్వాత హరిదేవ్ పూర్ పోలీసు స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఎఫ్ ఐ ఆర్ ప్రకారం చందన్ మల్లిక్ అనే నిందితుడు ఆ మహిళను మలంచ దగ్గరలోని మరో నిందితుడి ద్వీప్ విశ్వాస్ ఇంటికి తీసుకువెళ్లాడు. అక్కడ ఇద్దరూ ఆమెపై అత్యాచారం చేశారని ఆమె ఆరోపించిందని హరిదేవ్ పూర్ పోలీసు అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ ప్రైవేటు స్కూల్స్ అండ్ కాలేజీ మేనజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రతిభ కనబర్చిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యాసంస్థల ముందు ఉన్న గొప్ప బాధ్యతలను గుర్తు చేశారు. గురువుల కృషి, త్యాగంతో విద్యలో ఉన్నత స్థాయికి వెళ్లవచ్చన్నారు. బోధన్ విద్యాసంస్థలు కరెస్పాండెంట్స్ లను అభినందించారు. విద్యారంగంలో బోధన్ ఉపాధ్యాయులు విద్యార్థుల నిర్వహణ, విజ్ఞనంలో ముఖ్యపాత్ర పోసిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు.. ట్రాస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోధన్ అధ్యక్షులు హరిక్రిష్ణ, దుష్యంత్, వై.శ్రీనివాస్ రావు, దిగంబర్ ,చక్రవర్తి,కృష్ణ మోహన్, సురేష్, జేపీ, చౌడరెడ్డి, సురేష్,మిద్దెల రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సంబంధించిన ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్ టి సి అధికారులతో సోమవారం నిజామా బాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గత నెల 28 భారీ వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు, వాగులు, చెక్ డ్యాములు తెగిపోయాయని, వాటన్నిటినీ పరిశీలించి త్వరగా మరమ్మత్తులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. చెరువు కట్టలు తెగిన దగ్గర తొందరగా మరమ్మతులు చేసి, రెండో పంటకు నీళ్లు ఉండేటట్లు, రెండో పంటకు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు. అలాగే భారీ వర్షాల వల్ల వంతెనలు, కల్వర్టులు, ప్రధాన రహదారులు, గ్రామాల్లోని రహదారులు, రోడ్లు ధ్వంసం అయినందున ప్రజలకు ఇబ్బంది కాకుండా త్వరగా పనులు చేపట్టి తాత్కాలికంగా రోడ్ల నిర్మాణం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో సమావేశమై నియోజకవర్గం లోని కులస్ పూర్, హుస్సేన్ నగర్, కొలిప్యాక్, రాంపూర్, రేకులపల్లి గ్రామాలకు బస్సును నడపాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అధికారులు ఈఈ నరేందర్, డి ఈ ప్రేమ్ కుమార్, ఆర్టీసీ అధికారులు ఆర్ ఎం, ఏ ఆర్ ఎం, ఆర్ అండ్ బి అధికారులు ఈ ఈ, డి ఈ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు అభివృద్ధిలో కలిసి రావాలి

మొదటి పేజీ తరువాయి)..

ముత్తాత కట్టారా? ప్రాణహిత- చేవేళ్ల ప్రాజెక్టులో మల్లన్నసాగర్ (ప్రతిపాదిత ప్రణాళికలోని తడ్కపల్లి చెరువును ఉద్దేశిస్తూ) లేదా? అని నిలదీశారు. కాసుల కక్కుర్తితో తుమ్మిడిహెట్టి దగ్గర నిర్మించాల్సిన బ్యారేజీని మేడిగడ్డలో నిర్మించడం ద్వారా రంగారెడ్డి జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందన్నారు. 'మహారాష్ట్ర సీఎంతో మాట్లాడుతున్నం.. 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ కట్టేందుకు అనుమతి అడిగాం. త్వరలో అక్కడకు వెళ్తా. వాస్తవానికి 148మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టేందుకు గతంలోనే ఒప్పందం జరిగింది. మధ్యే మార్గంగా 149-150 మీటర్లు ఎత్తులో ప్రాజెక్టును నిర్మించి రెండు లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తాం" అని పేర్కొన్నారు. గోదావరి జలాలు తరలించడం ద్వారా చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ ప్రజలను ఆదుకుంటామన్నారు.

### పదేళ్లలో బీఆర్ఎసకు ఆ ఆలోచనే రాలేదు

పదేళ్ల పాలనలో గోదావరి, కృష్ణా జలాలను హైదరాబాద్‌కు తరలించాలన్న ఆలోచనే చేయని ఘనత బీఆర్ఎసది అని ధ్వజమెత్తారు. "ఎన్నికలకు ముందు నల్లగొండలో ప్రచారానికి వెళ్లినప్పుడు.. అన్నా మూసీ నది మాకు విషం ఇస్తోందని అక్కడి ప్రజలు చెప్పారు. ఆనాడే వారికి మాట ఇచ్చా. అందుకే పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టాం. తద్వారా హైదరాబాద్‌నూ సుందర నగరంగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు. ఎవరు అడ్డం పడినా, ఒక్కొక్క అవాంతరాన్ని అధిగమించుకుంటూ వెళ్తామని స్పష్టం చేశారు. రూ.7360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తీసుకువస్తున్నామని, ఇందులో 15, 16 టీఎంసీలు హైదరాబాద్ దాహార్తి తీర్చేందుకు, పరిసర ప్రాంతాల్లోని చెరువులు నింపేందుకు వినియోగిస్తామన్నారు. 4, 5 టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు వాడనున్నట్టు తెలిపారు. మురికి కూపంగా మారిన మూసీ నదిని అద్భుతంగా మార్చుకుందామా? వద్దా? అనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెసకు మంచి పేరు వస్తుందనే కొందరు దుర్మార్గులు మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. 'రాజకీయంగా కోపం ఉంటే మాతో కొట్లాడండి. కడుపులో విషం పెట్టుకొని ప్రాజెక్టులను ఆపొద్దు. కలిసి రండి.. అభివృద్ధిలో భాగస్వాములు కండి' అని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కింద బుద్వేల్‌ను అద్భుతంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నామని, మూడేళ్లలో ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. వచ్చే వందేళ్లు రాష్ట్రం, హైదరాబాద్‌ను ఎలా అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ప్రణాళికతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ తీసుకొస్తున్నామని, డిసెంబరు 9న జాతికి అంకితం చేస్తామన్నారు. విపక్ష నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని రకాలుగా అడ్డం పడినా ప్రభుత్వం తిప్పికొడుతుందని, ఒక్కొక్కరి సంగతి తేలుస్తుందని అన్నారు. 'ఇది ఇందిరమ్మ రాజ్యం.. పేదల రాజ్యం.. పేదలకు న్యాయం జరుగుతుంది' అని ఉద్ఘాటించారు.

## మూసీ లూటీ కోసమే

మొదటి పేజీ తరువాయి)..



వృధాగా వదులుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక 24 గంటలు హైదరాబాద్‌లో నల్లా నీళ్లు వచ్చేలా చూస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఉచిత తాగునీటి పథకాన్ని కూడా కాంగ్రెస్ రద్దు చేస్తుందని చెప్పారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి రూ.12 వేల కోట్ల డ్రగ్స్‌ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగల్ ఫోర్స్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ముడుపులు ముట్టాయా? అందుకే తెలంగాణ పోలీసులు చూసీ చూడనట్టు వ్యవహరించారా? అన్న అనుమానం కలుగుతోందన్నారు.

# బిజెపి ఉపాధ్యక్షులుగా 8మందికి ఛాన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందరి ఊహలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర కమిటీలో తనదైన ముద్ర వేసుకున్నారు. కొత్త కమిటీలో ఉపాధ్యక్షులుగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, ఎం. జయశ్రీ, కొల్లి మాధవి, డాక్టర్ జె. గోపి (కళ్యాణ్ నాయక్), రఘునాథ్ రావు, బండ కార్తిక రెడ్డిలకు చోటు ద క్కింది. ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎన్. గౌతం రావు, టి. వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమించారు. కార్యదర్శులుగా డా. ఒ. శ్రీనివాస్ రెడ్డి, కొప్పు భాష, భరత్ పర్‌షాద్, బండారు విజయలక్ష్మి, స్రవంతిరెడ్డి, కరణం పరిణిత, బద్దం మహిపాల్ రెడ్డి, డాక్టర్ తూటుపల్లి రవి కుమార్, కోశాధికారిగా దేవికి వాసుదేవ్, సంయుక్త కోశాధికారిగా విజయ్ సురాన జైన్, ముఖ్య అధికార ప్రతినిధిగా ఎన్‌వి సుభాష్‌ను నియమించారు.మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ మేకల శిల్పారెడ్డిని నియమించారు. యువ మోర్చా అధ్యక్షునిగా గణేష్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా బస్వాపురం లక్ష్మీనర్సయ్య, ఎస్‌సి మోర్చా అధ్యక్షునిగా క్రాంతి కిరణ్, ఎస్‌టి మోర్చా అధ్యక్షునిగా నేనావత్ రవి నాయక్, ఒబిసి మోర్చా అధ్యక్షునిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనారిటీ మోర్చా అధ్యక్షునిగా సర్దార్ జగ్‌మోహన్ సింగ్‌ను నియమించారు.

దత్తాత్రేయ కుమార్తెకు కార్యదర్శి పదవి : ఇదిలాఉండగా రాంచందర్ రావు తన కార్యవర్గంలో బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మికి కార్యదర్శిగా అవకాశం కల్పించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సూచించిన బండ కార్తిక రెడ్డికి ఉపాధ్యక్షురాలిగా చోటు కల్పించారు. ఇంకా మరి కొందరికీ అవకాశం కల్పించినట్లు సమాచారం. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ హెూం మంత్రి టి. దేవేందర్ గౌడ్ తనయుడు టి. వీరేందర్ గౌడ్‌కు ప్రధాన కార్యదర్శిగా స్థానం కల్పించారు.

బిసిలకు పెద్ద పీట.. : పార్టీ రాష్ట్ర కమిటీ కూర్పుకు రాంచందర్ రావుకు చాలా సమయం పట్టింది. పార్టీ కమిటీలో నూతన రక్తం తీసుకుని వచ్చేందుకు ఆయన శ్రమించారు. అదేవిధంగా విద్యావంతులకు, వెనుకబడిన వర్గాలకు పెద్ద పీట వేశారు. మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, వీరేందర్ గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండరు విజయలక్ష్మి తదితరులకు కీలక పదవులు అప్పగించారు. కార్యవర్గం కూర్పులో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం ఇచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999